

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 27, ఆగస్టు 2025 పేజీలు - 8


# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### - ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలనీ సూచించారు. రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, మందుల లభ్యత, శుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే మాతా శిశు ఆరోగ్య సేవలు, టీకా కార్యక్రమాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గర్భిణీ స్త్రీల ప్రసవాల సంఖ్యను పెంచాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుంది అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆమె వెంట చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి, ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, మండల వైద్యాధికారి నర్మదలు ఉన్నారు.

### మైనర్ బాలిక పై బలవంతంగా అత్యాచార ఘటనలో

# నిందితుడుకి 51 ఏళ్ల జైలు, జరిమాన

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం ఘటనలో నిందితుడు ఖయ్యూం పైన తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా మంగళవారం ఏడిజె-2, ఎస్సీ, ఎస్టీ కోర్టు, అత్యాచారం పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించిననట్లు జిల్లా ఎస్పీ శరత్ పవర్ తెలిపారు. 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.25,000 జరిమానా. 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా విధించినట్లు తెలిపారు. మొత్తం కలిపి 51 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.80,000/జారినామా బాధితురాలికి రూ.7 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి డిఎస్పీ, మట్టయ్య ఏఎస్ఐ, అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన కె.శివరాం రెడ్డి, నల్గొండ డిఎస్పీ, సిఐ కె.కొండల్ రెడ్డి, తిప్పర్తి యస్.ఐ వి.శంకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సిడిఓ కిరణ్ కుమార్ లైజన్ అధికారులు, నరేందర్, మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# చంద్రమౌళి గౌడ్ సేవలు చిరస్మరణీయం : ప్రభుత్వ విప్

వివరాలు 8లో

### ఖరీదైన కార్లలో రాత్రి సమయాలలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న

# నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్టు

### జిల్లా ఎస్పీ శరత్ పవర్



నల్గొండ జిల్లా బ్యూరో

దొంగతనాలకు పాల్పడుతున్ననాలుగురు దొంగల ముఠాలలో మొత్తం 16 మంది సభ్యులు అరెస్ట్. మొత్తం 26 నేరాలలో 200లకు పైగా మేకలను దొంగలించిన ముఠా సభ్యులను అరెస్టు చేసినట్టు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగల ముఠా సభ్యుల నుండి 2లక్షల 46 వేల రూపాయల నగదు, 2 లక్షల 75 వేల రూపాయల విలువ గల 22 గొర్రెలు, 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్ చేసినట్లు తెలిపారు. గతంలో వీరు 30కి పైగా నేరాలలో నిందితులని చెప్పారు. గత కొంత కాలంగా జిల్లాలో మేకలు, గొర్రెలు దొంగతనం జరుగుతున్న నేపద్యంలో జిల్లా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులపై నిఘా ఉంచి తెలిపారు. శాలిగౌరారం పోలీసులు బైరవోనిబండ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో వారిని చూసి ఒక షిఫ్ట్ డిజైర్ కారు ఏపి 09 బిక్యూ 3128 వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే శాలిగౌరారం పోలీస్ వారు అట్టి

మిగతా 3లో

# నిధులులేక నీరసించిపోతున్న పంచాయితీలు

### పల్లెల్లో అభివృద్ధి పనులు కరువు






నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పంచాయతీలు నిధులు లేక నీరసించిపోతున్నాయి. 2024 మార్చి 1న సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఏడాదికిపైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించే క్రమంలో పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి మరీ పంచాయతీల నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. చెత్తను సేకరించి ట్రాక్టర్ల ద్వారా సెగ్రిగేషన్ షెడ్లకు తరలించాలి. ట్రాక్టర్ల వినియోగానికి డీజిల్ ఖర్చుతోపాటు వాటి నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు, నీటి సరఫరా చేసే మోటార్ల మరమ్మతులు తదితర వాటికి పంచాయతీలకు వచ్చే ఆదాయంతోపాటు కార్యదర్శులు తమ జేబు నుంచి డబ్బులు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ఏర్పాటు కోసం అవుతున్న ఖర్చును భరించలేక పంచాయతీ కార్యదర్శులు లబోదిబోమంటున్నారు. కొద్ది రోజుల్లో బతుకమ్మ, దసరా పండగలు రానున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు బతుకమ్మ ఆడుకునేందుకు, దసరా ఉత్సవాల నిర్వహణకు అవసరమైన పనులు చేపట్టాల్సి ఉంటుంది. వాటి ఖర్చు తడిచి మోపెడవుతుందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో మొత్తం 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటి వరకు మేజర్ గ్రామ పంచాయతీకి రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు సొంతంగా ఖర్చు పెట్టి నిధుల విడుదలకు ఎదురుచూస్తున్నామని కార్యదర్శులు చెబుతున్నారు. ఈ విషయమై డీపీవో వెంకయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా ఎస్ఎఫ్‌సి,14 ఫైనాన్స్ నిధులు పంచాయతీలకు రావడం లేదు. అయినా గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలి

## సెప్టెంబర్ 3 నుండి మండల స్థాయి క్రీడలు

### ఎంఈఓ మాలతీ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని మండల ఎంఈఓ మాలతి అన్నారు. సెప్టెంబర్ మూడు నుండి మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆమే తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో 69వ పాఠశాల క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14, 17 బాల బాలికల విభాగాల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్టిక్స్ నిర్వహించబడుతుందని, అండర్ 14 విభాగానికి చెందిన బాల బాలికలు 1-1-2012 తర్వాత అండర్ 17 విభాగానికి చెందిన బాల బాలికలు 1-1-2009 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. అండర్ 14 అండర్ 17 బాలురకు సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి, రమేష్ రెడ్డి, సంధ్య పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్‌ఎం ప్రదర్శన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల స్థాయి టీఎల్‌ఎం ప్రదర్శన మంగళవారం పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. మండల విద్యాధి కారి ఎండి సలీం షరీఫ్ టిఎల్‌ఎం ప్రదర ప్రదర్శన ప్రారంభించి మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థులకు విషయ అవగాహన అర్థవంత మైన సులభతరమైన బోధనకు టిఎల్‌ఎం వాడాలని సూచించారు. చుట్టూ పరిసరా లలో అతి తక్కువ ఖర్చుతో విద్యా బోధనకు సంబంధించిన బోధనోపకరణాలను ప్రతి పాఠశాల సబ్జెక్టు ఉపాధ్యాయులు సొంతంగా తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించవలసిన అవసరం ఉన్నదని తెలిపినారు. టిఎల్‌ఎం తయారీలో ఉపాధ్యాయులు విద్యార్థుల భాగస్వామ్య ఉండేటట్లు చూసుకోవాలని తెలిపినారు. ఉత్తమ ప్రదర్శన పది పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో టిఎల్‌ఎం ఉత్తమ ప్రదర్శనతో చేసి కోదాడ మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. తెలుగు విభాగంలో బి.సుజాత ఎంపీపీ ఎస్ గర్ల్స్ ఆజాద్ నగర్, జీ.వి. కిరణ్మయి ఎంపీపీ ఎస్ ముస్లిం బజార్, సుమయ్య పర్వీన్ ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ విభాగంలో ఏ. పద్మ ఎంపీపీ ఎస్ బాలాజీ నగర్, గణితం పి.కవిత ఎంపీపీ ఎస్ గణపవరం, బి .ఆర్ .సి రెడ్డి ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం, ఎస్. బుల్లయ్య ఎంపీపీ ఎస్ రెడ్లకుంట, సాంఘిక శాస్త్రం జే.సమత ఎంపీపీ ఎస్ టీబీ పాలెం, ఎస్. కె. అఫ్రీన్ యుపిఎస్ ఉర్దూ మీడియం కోదాడ, ఎస్.కె నేహా యుపిఎస్ ఉర్దూ మీడియం కోదాడ బెస్ట్ టిఎల్‌ఎం మండల్ లెవెల్ సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కోదాడ మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలలో ఆగస్టు 31 వరకు జరిగిన బోధన కార్యక్రమాలను, అభ్యసనా అభివృద్ధి కార్యక్రమాలను, నూతన విద్యార్థుల నమోదును,ఎఫ్ ఎల్ ఎన్, లిప్, ఫార్మేటివ్ పరీక్షలు, మధ్యాహ్న భోజనం, పాఠశాలల వసతులు సౌకర్యాలు భవిష్యత్తు ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు, రామారావు, వెంకటేశ్వర్లు, మండల రిసోర్స్ పర్సన్‌లు గడ్డం రవిచందర్, రామా నాయక్, ఏ పద్మ, సుమయ్య పర్వీన్, అంకులయ్య, అజీముద్దీన్, వేణుబాబు, స్రవంతి, సిఆర్పిలు కోదాడ మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మండల విద్యాకేంద్రంలో టిఎల్‌ఎం మేళా



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల విద్యా వనరుల కేంద్రం చిలుకూరు టిఎల్‌ఎం లు మాట్లాడుతూ చిలుకూరు మండల విద్యా కేంద్రంలో టిఎల్‌ఎం మేలా నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతిలో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరచడానికి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి యం.గురువయ్య కొనియాడారు. మండల స్థాయిలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్‌ఎం మాట్లాడతూ అన్నట్లు తయారు చేసినారు అని అందరూ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు అంతేకాకుండా జిల్లా స్థాయికి పది రకాల మోడల్స్‌ను ఎంపిక చేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలుతో పాటు గ్రామాల బుభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనులు చేసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మారుమూల గ్రామాలు,తండాలు,పంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడంతో పాటు సీసీ రోడ్లు,అండర్‌డ్రైనేజీ తదితర పనులు చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకెళ్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,పీఎసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,మన్నె బాలరాజు,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,నాయకులు గడ్డం బాల్ రెడ్డి,సందిగిరి బస్వయ్య,బండారి ఆగమయ్య గౌడ్,దండెం ప్రభాకర్, చింతల శ్రీనివాస్ రెడ్డి,పంజాల పెంటయ్య గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,బెండె ప్రవీన్, సామల వేణు,టంటం రఘు,నరేష్,యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలాంచి శ్రీకాంత్,దూడల మధు గౌడ్,సోమ శివకుమార్,కొలను నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి



చిలుకూరు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి చిలుకూరు మండల పార్టీ ఎమ్మార్వో ఎంపీడీవో కార్యా లల్లో వినతి పత్రాల అందజేత చిలుకూరు మండలంలో జిల్లా మండల పార్టీల అధ్య క్షులు చల్లా శ్రీలత రెడ్డి మహేష్ ఆదేశాల మేరకు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసులలో ఎంపీడీవో ఆఫీస్ సూపరిం డెంట్ ప్రతాప్ సింగ్‌ని కలిసి రాజీవ్ యువ వికాసం పేరిట దరఖాస్తుదారులకు అ ర్హులైన వారందరికీ తక్షణమే రుణాలు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పేరిట ఇచ్చే వంటగ్యాస్ సిలిండర్లలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ అమౌంట్ 312 కేవలం రెండు సిలిండర్లుకు మాత్రమే పడ్డాయని మిగతా నాలుగు సిలిండర్లకు పడలేదని అన్నిటికీ వేయాలని డిమాండ్ చేశారు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ దరఖాస్తులు కూడా పెండింగ్‌లో ఉన్నవారిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో ఆఫీస్‌లో డిప్యూటీ తాసిల్దారు నాసిని కర్ణ శ్రీ ని కలిసి ఇందిరమ్మ ఇండ్లకు వెంటనే నిధులు మంజూరు చేసి దరఖాస్తుదారుల ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. చిలుకూరు నుండి బేతవోలు రోడ్డులో నక్కల తూము బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తీపిరిశెట్టి బసవయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ మోదుగు శ్రీనివాసరెడ్డి జిల్లా పార్టీ సభ్యులు బత్తిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహ, వర్మ కొండా శీను మండల ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్ కిసాన్ మోర్చా నాయకులు కోడారు రాము కందరపోయిన సైదులు, దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య మాదిగ యువమోర్చా నాయకులు మేకపోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ క్లబ్ సెంట్రల్ భువనగిరి ఎంపల్లి బుచ్చిరెడ్డి, మురళి సౌజన్యంతో విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో సత్యనారాయణ చేతుల మీదుగా 10 మంది విద్యార్థినులకు అందజేశారు. అంతకుముందు విద్యార్థులకు భువనగిరి సుమంత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని, పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థులకు వివిధ రకాల వసతులు కల్పించాలని, దాతలు, ప్రభుత్వం కల్పించే ఈ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సుమంత్ రెడ్డి, సభ్యులు యాదగిరి, కొండల్ రెడ్డి,పద్మారెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యానంద్, పారిజాత, గణేష్, నారాయణ, విజయలక్ష్మి, బాలరాజు, రమ, శ్రీనివాస్, హేమలత, పట్నం గణేష్, గుంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు పడకంటి రాజు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పోలేపల్లి రాంనగర్‌కు గ్రామానికి చెందిన పోలె చిన్న యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పడకంటి రాజు తన వంతు సహాయంగా 5000 రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. మంగలి అంజయ్య, మోగుతాళ దుర్గయ్య, ఏ.వెంకటేశం, పోలె చంద్రయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పడకండి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా రాజు ఎంతోమందికి సహాయ సహకారాలు అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

### లయన్స్ క్లబ్, విశ్వకర్మ విద్యా విభూషణ్

# జాతీయ పురస్కారాలకు డా. శ్రీనివాసాచారి ఎంపిక

### డా. ఇడికోజు శ్రీనివాసాచారి రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలు



చండూర్, మేజర్‌న్యూస్ : సాహిత్య రంగం, విద్యా సేవా రంగం, పరిశోధనలో విశిష్టమైన కృషి చేసి తెలుగు లోకానికి గొప్ప సేవలు అందిస్తున్న డా. ఇడికోజు శ్రీనివాసాచారి వరుసగా రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ ఆధ్వర్యంలో తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా, ఆగస్టు 31, 2025న హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న "శతాధిక (100) కవుల ఘన సన్మాన మహోత్సవం"లో డా. శ్రీనివాసాచారి సాహిత్యానికి, కవిత్వానికి చేసిన విశేష కృషికి గాను ఘనంగా సత్కరించనున్నారు. ఈ మహోత్సవానికి ప్రముఖులు, సాహితీవేత్తలు, లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు హాజరుకానున్నారు. అలాగే, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక దార్మిక కళా పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వహిస్తున్న "శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం - 2025"లో కూడా డా. ఇడికోజు శ్రీనివాసాచారిని విద్యా, సాహిత్య రంగాలలో చేసిన అమూల్యమైన కృషికి గాను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 21, 2025న హుస్నాబాద్, సిద్ధిపేట జిల్లాలో జరగనుంది. విద్యావేత్తగా, సాహిత్య విమర్శకుడిగా, పరిశోధకుడిగా డా. ఇడికోజు శ్రీనివాసాచారి ఇప్పటికే అనేక గ్రంథాలు రచించారు. ప్రత్యేకంగా తెలుగు జానపద గిరిజన సాహిత్యం, ఆధునిక తెలుగు కవిత్వంపై లోతైన పరిశోధనలతో, సమగ్ర సమీక్షలతో , పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు విద్యా సేవలో గుర్తింపు పొందారు. ఉపన్యాసకుడిగా అనేక సదస్సుల్లో పాల్గొని తెలుగు సాహిత్యాన్ని విస్తృత స్థాయిలో పరిచయం చేస్తున్నారు. డా. శ్రీనివాసాచారి ఒకేసారి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించడం తెలుగు విద్యావర్గాల్లో, సాహిత్యవర్గాల్లో ఆనందాన్ని కలిగించింది. ఆయనను సత్కరించనున్న రెండు మహోత్సవాలకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

# నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్టు

*(మొదటిపేజీ తరువాయి)*

వాహనాన్ని పట్టుబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అందులో ముగ్గురు పురుషులు, ఒక మహిళా ఉన్నారు. వారిని మా వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది అన్నారు. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు 1) సంపంగి వెంకటేష్ 2) వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 3) సంపంగి శారద 4) దాసర్ల వినోద్ కుమార్ ఏ.కోటి వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్‌లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారంగా వీరికీ పరిచయం ఉన్న వారందరూ కలిసి నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడుతుంటారు. పట్టుబడిన నేరస్థులు చెప్పిన వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాలో మొత్తం 15 చోట్ల రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. వీరు దొంగలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారు. ఇట్టి 26 నేరాలలో సంబంధించి 200లకు పైగా మేకలను రెండు లక్షల నలబై ఆరు వేల రూపాయల నగదు, 2 లక్ష డెబ్బైయిదు వేల రూపాయల విలువ గల 22 గొర్రెలు 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇట్టి ముఠా సభ్యులను నల్గొండ డి.ఎస్.పి. శ్ర.కె.శివరాం రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతిభ కనబరిచిన వారిలో నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.జితేంధర్ రెడ్డి, యం.నాగభూషణ్, కె.కొండల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శాలిగౌరారం, నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు, యస్.ఐలు శివ కుమార్,విజయ్ కుమార్, రవి, రవి కుమార్, సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా,సూఫీయాన్ అలీ, రామ్ ప్రసాద్, నాగరాజు, సిసిఎస్, కానిస్టేబుల్ అశ్రార్, మహేశ్,వెంకట్ రామ్, సాయి ఇతర కృషిసిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎప్.పి. ప్రత్యేకంగా అభినందించి ప్రశంశా పత్రాలు అందజేసి రివార్డును ప్రకటించారు.

# నానోయూరియాపై రైతులకు అవగాహన



అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని రైతులకు మండల తహసీల్దార్ రాగ్యానాయక్, మండల వ్యవసాయ అధికారి సరిత మంగళవారం నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యూరియా ప్రత్యేక టెక్నాలజీతో తయారు చేయబడిందన్నారు. ఒక 1.2 నానో యూరియా ఒక బస్తా యూరియాకు సమానమని తెలియజేశారు. నానో యూరియాలో నత్రజని లభ్యత 80 శాతం ఉంటుందన్నారు. నానో యూరియా పరిమాణం చాలా తక్కువ యూరియాను నీటిలో కలిపి పిచికారి చేసినప్పుడు అది మొక్క అను రంధ్రాల ద్వారా మొక్క లభ్యమవుతుందన్నారు.నత్రజని వృథా తగ్గించి కాలుష్యంగా తగ్గుతుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా చాలా తక్కువ ధరకు లభ్యమవుతుందని,45 కేజీల సాంప్రదాయ యూరియా బస్తా ధర రూ.266లు ఉంటే, 1.2 నానో యూరియా రూ.225లకు లభ్యమవుతుందన్నారు. రవాణా సులభతర మవుతుందని రైతులకు తెలియజేశారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని తాసిల్దార్‌కి వినతి



మర్రిగూడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మగూడ గ్రామంలో హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు జక్కర్తి శ్రీనివాసులుకు, న్యాయవాది వినోద్ హిందుస్తానీ వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం అంత్యక్రియలు నిర్వహిస్తున్న స్థలంలో కనీస సౌకర్యాలు లేవని, నిధులు కేటాయించి సరైన వసతులు కల్పించాలని కోరారు.

# మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి తహసిల్దార్ జక్రతుర్తి శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద బాధిత కుటుంబానికి రు.20,000/- ఆర్థిక ప్రయోజనం అందించే పథకానికి గ్రామాల లోని అందరు అర్హులనుండి దరఖాస్తులు వచ్చేవిధంగా అవగాహన కల్పించి దరఖా స్తులు చేయించాలని ఆయన సిబ్బందికి సూచించారు. 2002 25 సంవత్సరాల జరిగిన లావాదేవీలు వహించి 2025-26 సంవత్సరంలో ఆర్థిక సంవత్సరాలు చర్చ నిర్వహించారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సీసీలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాగత వేడుక




నిడమనూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నిడమనూరు ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగత వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తెలుగు దనం ఉట్టిపడేలా ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. నిర్మల, ఉపాధ్యాయులు సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగూర్ వలి, శేఖర్, సలీం, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సంధ్య, నరేష్ కుమార్, సైదా నాయక్, ఖలీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఎంపీడీవో హెడ్ ఆఫీస్‌కు సరెండర్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ ఎంపీడీవో జిసి మునయ్యను హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌కు సరెండర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీఈఓకు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలతోపాటు జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం దరఖాస్తులపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించగా మర్రిగూడ ఎంపీడీవో కాల్ లిఫ్ట్ చేసి హోల్డ్ లో పెట్టారు. మళ్లీ కాల్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేసి తాను లీవ్ లో ఉన్నట్లు నిర్లక్ష్యం సమాధానం చెప్పడంతో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ వన్ మంత్ శాలరీ ఆపిన నీలో మార్పు రాలేదని వెంటనే హైదరాబాద్ ఆఫీస్‌కు సరెండర్ చేయాలని సీఈఓను ఆదేశించారు. అనంతరం ఎన్ఎఫ్‌బిఎఫ్ స్కీమును స్థానిక తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులను కంటిన్యూ చేయాలని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లోనే ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.



సూర్య www.suryaa.com



# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్, ప్రత్యేకాధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశానుసారం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, వినాయక మండపాల నిర్వాహకులతో గణేష్ నవరాత్రుల సన్నాహాక (పీస్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. వచ్చే సెప్టెంబర్ 4,5,6 రోజులలో నిమజ్జనానికి సంబంధించి పెద్ద చెరువు వద్ద క్రేన్, లైటింగ్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఇట్టి మూడు రోజులలో వినాయక నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సతీష్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఏఈలు ప్రభాకర్, అఖిల్,స్వామి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, మెప్మా డీఎంసీ రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు



కోవాలని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని మంగళవారం సమన్వయ సమావేశంను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీసు, మండల పంచాయితీ అధికారుల పాల్గొని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉండి 2017 సంవత్సరం తర్వాత కుటుంబ పెద్ద పురుషుడు గాని మహిళ గాని చనిపోయిన వారందరూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 30 లోపు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నేలపట్ల నరేష్, మునుగోడు మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, ఎస్సై ఇరుగు రవి ,మండల పంచాయతీ అధికారి మహ్మద్ ఆథర్ ఫర్వేజ్, పంచాయతీ కార్యదర్శిలు చిత్రం రమేష్, లింగస్వామి, పుష్పలత, సరిత, గీత తదితరులు పాల్గొన్నారు.



**గరిడేపల్లి :** గణేష్ ఉత్సవాల్లో డిజేలు ఇషేధమని ఎస్ఐ చలికంటి నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలు వాడకూడదని, శాంతిభద్రతల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిజేల వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. గతంలో డిజే యజమానులందరిని తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసిన విషయాన్ని గుర్తుచేసిన అయిన కొందరు యజమానులు ముందుగానే డిజే కోసం అడ్వాన్స్ తీసుకున్నట్లు సమాచారం అందిందన్నారు. ఉత్సవాల్లో ఎవరైనా డిజేలు పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలతో పాటు తహసీల్దార్ ఎదుట హాజరుపరచి మళ్లీ బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతల కోసం డిజే యజమానులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



**చౌటుప్పల్ :** రాష్ట్రంలో విగ్నలు తొలిగిపోయి ప్రజలందరికి సకల శుభాలు కలగాలి భాజపా రెడ్డి బావి గ్రామ బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేష్ గౌడ్ ఆకంక్షించారు. వినయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, చౌటుప్పల మండల ప్రజలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు గణనాథని ఆశిస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురరోగ్యాలు సకల సంపదలు సిద్దించాలని ఆకాంక్షించారు. గణపతి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చేందాలని నందగిరి వెంకటేష్ గౌడ్ అభిలాషించారు.

**చౌటుప్పల్ :** మండల పరిధి పెద్దకోండూర్ గ్రామ చెరువును పురపాలక కమీషనర్ జి



వెంకట్రాంరెడ్డి పరిశీలించారు. గణపతుల నిమర్జణం చేయడం గురించి అధికారులతో చర్చించారు. నిమర్జణం చేసేందుకు వచ్చేటటువంటి బక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులకు, పంచాయతి సిబ్బందికి భోజన వసతి కల్పించాలని కార్యదర్శికి వివరించారు.

**చౌటుప్పల్ :** పండుగలోకెల్ల వినాయక చవితి పండుగ సంబరమైనదని త్రినిటి



పాఠశాల డైరక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని త్రినిటి పాఠశాలలో వినాయక చవితి ముంధస్సు సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంబరాలలో భాగంగా విద్యార్థులు కలిసి వినాయకుని ఆకారంలొ ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు. చిన్నారులు వివిధ వేషాదరణలో ఆకట్టుకున్నారు. ఆమే మాట్లాడుతూ.. పండుగలోకెల్ల వినాయక చవితి పండుగ సంబరమైనదని అన్నారు. పల్లే పట్టణ అన్న తేడ లేకుండా ప్రాంతలల్లో అందరు కలిసి మేలిసి ఉత్సవాలను ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతి సహజమైన పర్వవరణాని రక్షించడానికి ప్రతి ఒక్కరు మట్టి గణపతులను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ కేవిబి కృష్ణారావు అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలనీ మునుగోడు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా లాభాలు పొందాలనీ సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పథకాల వివరాలను అధికారులూ, ప్రజా ప్రతినిధులూ క్షేత్ర స్థాయిలో పేదలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతికి వివరించాలన్నారు. ఇప్పటికే అనేక పథకాలు అమలులో ఉన్నాయని, వాటిని పూర్తిగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రం అందిస్తున్న ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల పథకం, జన ధన్ ఖాతాలు, ఆయుష్మాన్ భారత్, రైతు సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జాతీయ కుటుంబ ప్రయోజన పథకాలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రతి అర్హుడూ తనకు సంబంధించిన పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ముందుకొచ్చి పథకాలను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అధికారులు పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే నిజమైన అభివృద్ధి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండల కేంద్రంలో 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయమును శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్టంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు అందులో భాగంగానే గురుకులాలలో కాస్మొటిక్ ఛార్జిలు,మెస్ చార్జీలు పెంచారని అన్నారు.. అలాగే రాష్టంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారని అన్నారు. అదే విధంగా మన మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా ప్రతీ పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ గురుకులాలకు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కూడా తెలియజేశామని అన్నారు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్యలు అందించడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు.ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతీ విద్యార్థి మంచిగా చదువుకొని మన మిర్యాలగూడకి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సిద్ధిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామం శ్రీ కొండపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ముందుగా కొండ పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు ప్రసాదం అందజేసారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించి వచ్చిన భక్తులకు మంచి నీటిని అందజేశారు. వీరి వెంట ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, సైదాపురం మాజీ ఉప సర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణపతి ఉత్సవాలు

## మట్టి విగ్రహాల పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, ఆర్యవైశ్య మహాసభ చింతపల్లి మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, చింతపల్లి గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

**కోదాడ :** మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్



ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో రంగురంగుల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కలుషితమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కనుక మట్టి తో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ టిపిరిశెట్టి రాజు,కాజా గౌడ్ ఒంటి పులి రమా శ్రీనివాస్, ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, నెమ్మాది దేవమణి, ప్రకాష్ బాబు, మేకపోతుల సత్యనారాయణ, గంధం పాండు, ఆర్ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ రమేష్,పారా వెంకటేశ్వరరావు, మల్లు నాగిరెడ్డి, తోకల విజయ, చామర్తి బ్రహ్మం, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం



మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమము ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిచే నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమములో మిర్యాలగూడ డి.ఎస్.పి. రాజశేఖర్ రాజు పట్టణ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ ఇంజనీర్, మేనేజర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు, పర్యావరణ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, మెప్మ సిబ్బంది, ఆర్‌పిలు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఇట్టి కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణములో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని తెలిపినారు. మండపాల వద్ద ధ్వని కాలుష్యము లేకుండా చూడాలని, ప్రతి రోజు పారిశుద్ధ్యము వీధిదీపాలు నిర్వహణ చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగినది. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుటకు సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు.

**చౌటుప్పల్ :** మట్టికి మనిషికి విడదీయరాని బంధం ఉందని, మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి ఉందని పురపాలక పరిశీలనాధికారి గుత్త వెంకటరామి రెడ్డి అన్నారు. మంగళవారం సుధాపిల్లల దంతవైద్యశాల డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, నీరజ సౌజన్యంతో లయన్స్ క్లబ్ సేవా ఆధ్వర్యంలో పురపాలక కార్యలయం ఆవరణంలో ఉచిత మట్టి గణపతి ప్రతిమల వితరణ కార్యక్రమంలో పురపాలక పరిశీలనాధికారి గుత్త వెంకటరామి రెడ్డి పాల్గోని వితరణ ప్రారంభించి ప్రాసంగించారు. లయన్స్ క్లబ్ సేవా ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా మట్టి గణపతి ప్రతిమ వితరణ కార్యక్రమం పర్యావరణం కాపాడుటకు దోహదపడుతున్నట్లు తెలిపారు. వివిధ రసాయన రంగుల విగ్రహాల వల్ల చెరువులో నిమర్జణం చేయడంతో రసాయనాలు నీటిలో కరిగి జలచరాలు చనిపోతున్నట్లు అన్నారు. రసాయనంతో




తయారు చేసిన విగ్రహల కంటే మట్టి విగ్రహలను పూజిస్తే పర్యావరణానికి ఎంతో సేయస్కరమని అన్నారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, అతహర్ పాష, కోశాధికారి సిలువేరు మంగయ్య, జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, గోశిక కురుణాకర్, కాసుల వెంకటేశం, రామాలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గోన్నారు.

**మర్రిగూడ :** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



తమ స్వహస్తాలతో రేగడి మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రంగురంగుల రసాయనాలు వాడి లంబోదరుడి విగ్రహాలు తయారు చేస్తూ పర్యావరణానికి ఆటంకం కలిగిస్తున్నారు. సమాజం మార్పు కోరుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మట్టిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని రక్షించుకుందాం అనే నినాదాలతో మట్టి గణపతులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రకృతికి ఆటంకం కలిగించకుండా మట్టిని ప్రేమిద్దాం మట్టిని కాపాడుకుందాం అని చిన్నారులు తెలిపారు. వేల రూపాయలు ఖర్చు చేసి రంగు రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను కొనుగోలు చేసి పూజించడం కంటే మట్టి విగ్రహాలను తయారు చేసి పూజించడం ఒక మంచి సాంప్రదాయంగా అలవాటు చేసుకోవడం ఉత్తమమని మేధావి వర్గం సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రూప్సింగ్, రేణుక, పుష్పలత, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, సుమనాదేవి, నీలిమ, వేదవతి తదితరులు ఉన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో యజ్ఞ ఫౌండేషన్



ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కాగా మట్టి గణపతి విగ్రహాలను తహసీల్దార్ సి.లాల్‌బహదూర్ చేతుల మీదుగా ప్రార ంభించి పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికి ఆదర్శంగా నిలిచి, పర్యావరణం కాపాడటంతో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టిన వారందరిని అభినందించారు. కార్యక్రమంలో డిటి శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్, ప్రతినిధులు మహేందర్‌కుమార్,హరినాథ్, ఉదయ్‌కిరణ్, సాయి, రామచంద్ర పాల్గొన్నారు.

**మేళ్లచెర్వు :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవాదాయ,రెవిన్యూశాఖల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, శివాలయం ఎగ్జిక్యూటీవ్ అధికారి సాంబిరెడ్డిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రెవిన్యూశాఖ సిబ్బంది జానకిరామ్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ గోపి, నారపరెడ్డి, చారి, మాగం రవి, పొనగండ్ల నారపరెడ్డి పాల్గొన్నారు.



**బీబీనగర్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను



ప్రతిష్టించి పూజించాలని తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు.మంగళవారం వినాయక చవితి పండుగను పుష్కరించుకొని టైగర్ చారిటేబుల్ ట్రస్ట్ అధినేత పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సమకూర్చిన మట్టి వినాయక విగ్రహాలను డిప్యూటి తహసీల్దార్ భగత్,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్‌తో కలిసి మట్టి వినాయకులను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రసాయక విగ్రహాలను చెరువులో,కుంటలో నిమర్జనం చేయడం వలన అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాకుండ నీరంత కలుషితమవుతుందని తెలిపారు.పర్యావరణ కాపాడటానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాన్నారు. అంతే కాకుండా పర్యావరణ కలుషితం కాకుండా ఉండటానికి మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.గత 25 సంవత్సరాల నుండి సామాజిక కార్యక్రమాలు చేస్తూ సమాజ శ్రేయస్సుతో పాటు పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్న పంజాల సురేష్ గౌడ్‌ను అభినంధించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,సదానంద్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,టంట రఘు,సామవల వేణు,రొడ్డ శ్రీనివాస్,తుమ్మల నర్సింహరెడ్డి,పొట్ట నవీన్,ఉపేందర్,సామా మల్లరెడ్డి,రాళ్లబంది వెంకటేష్ గౌడ్,నేదునూరి ముఖేష్,సుధర్శన్,తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** సాంప్రదాయ పరంగా మట్టి వినాయకుడికి విశిష్టత ఉందని, మన



పూర్వికులు ఎప్పటి నుంచో మట్టితోనే వినాయక విగ్రహలను మలిచి, పూజించి నిమర్జణం చేసే ఆచారాన్ని కొనసాగించారని గ్రీన్ గ్రో పాఠశాల చైర్మన్ బండి వీణ-అనీల్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో వినాయక చవితి పురస్కరించుకొని మట్టి వినాయకుల విగ్రహల తయారి, వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులే బంక మట్టిని తీసుకొచ్చి వినాయకుల ప్రతిమలను తయారు చేసారు. వేడుకలల్లో విద్యార్థులు శివ పార్వతుల, విగ్నేశ్వర కుమార స్వాముల వేషాదారనతో పాఠశాల ప్రాంగణంలో వినాయక జన్మ వృత్తాతం నాటకాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు గణపతికి పూజ కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి , అధ్యాపక బృందం పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** చింతలగూడెం గ్రామంలొ ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులు గణేష్



పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పండుగలన్నిటిలో వినాయక చవితి పండుగ సంబరమైనదని పిల్లలు, పెద్దలు అందరు వినాయకుడి పండుగ సంబరంగా జరుపుకుంటారని చింతగూడెం ఎంపిపిఎస్ పాఠశాల హెడ్‌మాస్టర్ శోభారాణి అన్నారు. ఆమే మాట్లాడుతూ పకృతి సహజమైన పర్వవరణాని రక్షించడాని మట్టి వినాయకులనే పూజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

# వీధి దీపాలు వెపించిన 42వ వార్డు ఇన్చార్జి షేక్ అజారుద్దీన్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం స్థానిక 42వ వార్డు సీతారాంపురంలో వీధి దీపాలు పోయి ఇబ్బంది పడుతున్నా సందర్భంలో స్థానిక ప్రజలు వార్డు ఇన్చార్జి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ కి తెలియ చేసిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దగ్గర ఉండి పాడు అయ్యిన లైట్లను మార్పించి కొత్త లైట్లను ఏర్పాటు చేపించడం జరిగింది. ఈ సందర్భంగా 42వ వార్డు ప్రజలు ఇన్చార్జి షేక్ అజారుద్దీన్‌ని అభినందిస్తూ,సమస్య అని తెలియచేసిన వెంటనే స్పందిస్తూ దగ్గర ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఇలాంటి యువ నాయకులు కావాలి అని అదేవిధంగా అజారుద్దీన్ లాంటి వారు ముందు ముందు రోజుల్లో వార్డులో ముఖ్యపాత్ర పోషిస్తూ ముందుండి నడపాలి అని కోరుకుంటున్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి నిందితుల అరెస్టు

## 1350 గ్రాముల గంజాయి, 22 గంజాయి చాక్లెట్స్ 8 మొబైల్ ఫోన్లు, 3మోటార్ సైకిళ్లు, 10 మంది నిందితుల అరెస్టు, ముగ్గురు పరారీ

### డి.ఎస్.పి.రాజశేఖర్ రాజ్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : గంజాయి అక్రమణ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన రాజకుమార్ పటేల్, సికిందర్, మిర్యాలగూడ సీతారాంపురం కు చెందిన సమీర్‌ల వద్ద నుంచి గంజాయి మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి మిర్యాలగూడ మాడుగులపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన యువతకు అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే వీరికి గంజాయి అలవాటు ఉన్న మాడుగుల పల్లి కి చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా, వారికి కూడా గంజాయిని బీహార్ రాష్ట్రం నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మాడుగుల పల్లి మండలం పూసలపాడు గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్, చింటూని పరిచయం చేసుకొని మాడుగులపల్లి పరిసర గ్రామాల యువతకు గంజాయిని అధిక ధరలకు అమ్ముతున్నారు. సోమవారం నాడు సదర్ రాజ్ కుమార్ పటేల్, కొండేటి యశ్వంత్, చింటూలు గంజాయి కోడెల శివ, బొల్లంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, వంశీ, దైద సందీప్, పందిరి చరణ్ తేజ, మిర్యాల వివేకానంద రెడ్డికి బుర్రి నవీన్‌లకు అమ్మడానికి కొండేటి యశ్వంత్, చింటూ బండిమీద మాడుగులపల్లి పాత రైల్వే క్వార్టర్ వద్దకు గంజాయిని, గంజాయి చాక్లెట్స్ ను తీసుకువెళ్లి అందిస్తున్నారు. అనే నమ్మకమైన సమాచారం మేరకు మాడుగుల పల్లి ఎస్ఐ క్రిష్ణయ్య తన సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగినది. వారి వద్ద నుండి 1350 గ్రాముల గంజాయి,22 గంజాయి చాక్లెట్స్‌ను, 3 మోటార్ సైకిళ్ళు, 8 సెల్ ఫోన్‌లను స్వాధీన పరుచుకోవడం జరిగినది. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్ డి.ప్రసాద్, మాడుగులపల్లి ఎస్ఐ క్రిష్ణయ్య, ఏఎస్ఐ నరసింహారావు, ఏఎస్ఐ. జాఫర్, ఏఎస్ఐ. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ ఎస్.సైదులు, ఎం.సైదిరెడ్డి, పి.అనిల్, ఎస్.ఆంజనేయులు, వై.యాదయ్య, జి.నరేష్, బి.సైదులు, వి.శ్రీనునాయక్, డ్రైవర్ సురేష్‌లను మిర్యాలగూడ డి.ఎస్.పి. రాజశేఖర్ రాజు అభినందించారు.



# గాయని మధు ప్రియకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రఖ్యాత గాయని మధు ప్రియ జన్మదినం సందర్భంగా మంగళవారం రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన మధుర గానంతో తెలుగు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన మధు ప్రియ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మధు ప్రియ తన గానంతో తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఆమెకు దీర్ఘాయుష్షు, కళాజీవితంలో శ్రేయోభివృద్ధి కోరారు.

### సెప్టెంబర్ 9న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో

# వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాసభ

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలనే డిమాండ్ తో చేయూత పెన్షన్ దారులతో గ్రామ సభ సీనియర్ నాయకులు గ్రామ ఇంచార్జీ బీభీనగర్ లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు, మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి, వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలని లేకుంటే సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో లక్షలాది మందితో చేయూత పెన్షన్ దారుల గర్జన మహాసభను నిర్వహిస్తున్నాం అని జిల్లా, నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మదిగ మొదటి తరం నాయకులు జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి,మండల ఇంచార్జీ బూడిద జానీ మాదిగ,సుంచు దేవయ్య మాదిగ, ఎంజేఎఫ్ నాయకులు సుంచు బాలయ్య మాదిగ, నాయకులు ఖలీల్, వృద్ధుల వితంతువుల, బీడీ కార్మిక గీత నేత కార్మిక చేయూత పెన్షన్ దారులు కొండం కృష్ణా రెడ్డి,నమిలే నర్సయ్య,సుంచు మల్లమ్మ, గార్లపాటీ లత, పారెల్లి కవిత, ఇప్ప ఊర్మిళ బీబీనగర్ ప్రమీల, దడిగే సుప్రియ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన దండోరా జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం ఐన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రికార్డ్ అసిస్టెంట్ చరణ్ రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న వివిధ ప్రచార మాధ్యమాలలో వచ్చిన కథనంతో ఆర్డీవో కృష్ణారెడ్డి తహశీల్దార్ కార్యాలయం సందర్శించి బాధితుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా చరణ్ రాజ్ అక్రమ వసూళ్ళ కు పాల్పడినట్లు బయటపడింది. ఆర్డీవో పూర్తి స్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించగా నివేదికను పరిశీలించిన కలెక్టర్ చరణ్ రాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు లంచం డబ్బులను తహశీల్దార్ జ్యోతి రికవరీ చేసి అట్టి డబ్బులను బాధితులను కార్యాలయంకు పిలిపించుకొని వారికి అందచేశారు.

# గొర్రెలు మేకలకు పారుడు రోగ టీకాలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : పశు వైద్య, పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి వచ్చేనెల తొమ్మిదో తారీఖు వరకు మండల వ్యాప్తంగా గొర్రెలకు మేకలకు పారుడు రోగ టీకాలు వేస్తున్నట్లు పశుశాఖ వైద్యులు డాక్టర్ సురేందర్, డాక్టర్ యమునా ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం తిరుగండ్లపల్లి గ్రామంలో 258 గొర్రెలు 35 మేకలకు, శివన్నగూడ గ్రామంలో 365 గొర్రెలు, 265 మేకలకు టీకాలు వేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, పాసియుద్దీన్ , శివ, నాగేందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాశి బోనాల పండుగ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ, వనమైసమ్మ లకురాశి బోనాలను మేకల శివ గౌడ్, లక్ష్మి ప్రియా దంపతులు, చిన్న కునూరి బిక్షం గౌడ్ సమర్పించారు. ఈ కార్యక్రమం చిట్యాల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాన కార్యక్రమం నేలపట్ల సంతోష్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రేకులగడ్డ నరసింహ గౌడ్ యూత్ అధ్యక్షులు మారగోని శ్రవణ్ కుమార్ గౌడ్ కుల పెద్దలు కాసుల రాములు గౌడ్, బొడ్డు లింగయ్య గౌడ్, ముద్దగొని శ్రీనివాస్ గౌడ్, కాసుల శంకరయ్య గౌడ్, కళ్లెం నరేందర్ గౌడ్, తొర్రునూరి మల్లేష్ గౌడ్, పాలకూరి వెంకన్న గౌడ్, దేశగొని జయంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ






మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం మిర్యాలగూడ డి.ఎస్.పి. రాజశేఖర్ రాజు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సిబ్బంది పరేడ్, కిట్ బాక్స్, సిబ్బంది యొక్క స్మాల్ సర్వీస్ బుక్‌లను, పోలీస్ స్టేషన్ భవనమును కేసు రికార్డులను, కేసు ఫైళ్లను తనిఖీ చేసి విలువైన సూచనలను ఇచ్చారు. అదేవిధంగా గణేష్ పండగ రాబోయే ఎన్నికల బందోబస్తు విధివిధానాలను గురించి సిబ్బంది యొక్క ఆరోగ్యం సంరక్షణ సమస్యల గురించి తగు సూచనలను ఇచ్చి. మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమంలో రూరల్ సీఐ. పి ఎన్ డి. ప్రసాద్, రూరల్ ఎస్సై పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌బీఎస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### తహశీల్దార్ పీ.శ్రీనివాస్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలో ఎన్ఎఫ్‌బీఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం మండల తహశీల్దార్ పి.శ్రీనివాస్ సూచించారు. పేద కుటుంబాల్లో ముఖ్య ఆర్థిక ఆధారమైన వ్యక్తి ఆకస్మిక మరణం చెందిన సందర్భాల్లో ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకమే ఎన్ఎఫ్‌బీఎస్ అని తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల కుటుంబ ప్రధానులు సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మృతిచెందినప్పుడు కుటుంబానికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మరణ ధృవపత్రం తదితర అవసరమైన పత్రాలతో మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది పేద కుటుంబాలు లబ్ధి పొందేలా ప్రజలు ముందుకు రావాలని తహశీల్దార్ కోరారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పై పోరుబాట

### – వరదకాల్వ నిర్మించాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ః సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ సాకలి కుంట నుండి హస్పటల్ వరకు వరద కాల్వ నిర్మించాలని, నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్



ఏర్పాటు చే యాలన్నారు. అన్ని వార్డుల్లో చేతిపంపు బోర్లను పునరుద్ధరించాలని, పద్మశాలికాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా ప్రజలు రోగాల భారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వారు పంచాయతీ కార్యద ర్శికి వనతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భావనలపెల్లి బాలరాజు, గొరిగె రాములు, ఆతరి గొప్పుల వెంకటరెడ్డి, పల్లె లింగస్వామి, నల్లచిన్న రాజు, నకిరేకంటి సురేష్, యాటవిష్ణుదేవయ్య పాల్గొన్నారు.

# చేపల దొంగల నుండి కాపాడాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పెంచికల్‌దిన్నె ఊర చెరువు యందు చేపలను దొంగల భారి నుండి కాపాడాలని మత్స్యకారులు సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుండి కాంట్రాక్టల చెరలో బలైనామని ఈ సంవత్సరం సభ్యులమే చేప పిల్లలను పోసి పెంచుతున్నామని ఇట్టి చేపలను దొంగలు విపరీతంగా దొంగలించి నష్టపెడుతున్నారని అన్నారు. సంబంధిత మత్స్యశాఖ అధికారులు ప్రభుత్వానికి తెలియజేయలన్నారు. కార్యక్రమంలో ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ మట్టయ్య, నాగయ్య, యామగాని లచ్చయ్య, సిద్దపొంగు సోమయ్య, రాచూరి సురేష్, యమగాని రాంబాబు, కుక్కడపు హుస్సేన్ చిలకరాజు జాన్, యమగాని వెంకటరమణ, యడవెల్లి శ్రీను, చంద్రయ్య, సిరికొండ మధు, కొత్త నాగయ్య, యామగాని సతీష్, ఇంజమూరి శ్రవణ్, వగ్గు సైదులు, సిరికొండ భిక్షం, సిరికొండ నాగేశ్వరరావు, యమగాని సురేష్, సతీష్ పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమనాయకుడు కామ్రేడ్ సుధాకర్‌రెడ్డికి నివాళులు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః ప్రజా ఉద్యమనాయకులు, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల మంగళవారం స్థానిక జంగిడి సెంటర్‌లో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి జీవితం, పోరాటం నిబద్ధత నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సుధాకర్‌రెడ్డి ఎల్లప్పుడు ప్రజా సమస్యలపై పోరాడి వామపక్ష ఉద్యమాలకు బలమైన పునాది వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు దేవరం సుజాత, సోమగాని లక్ష్మమ్మ, సింగం పుల్లమ్మ, సోమగాని వెంకటమ్మ, సీతమ్మ, అరుణ, పుల్లమ్మ, మంగమ్మ, లక్ష్మమ్మ, షేక్‌ఆశా, నాగమణి, ఫాతిమా, రేణుక, లక్ష్మీ, మౌనిక పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయి టీఎల్ఎం మేళా

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయి టిఎల్ఎం మేళా కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ ప్రారంభించారు. విద్యార్థుల అభ్యాసాన్ని సులభతరం చేయడానికి ఉపాధ్యాయులు రూపొందించిన పలు వినూత్నమైనటువంటి టిఎల్ఎంలను ఈ మేళాలో ప్రదర్శించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సువర్ణ, నాగమణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

### నిరుపయోగంగా ఉన్న

# ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకరావాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఉండాలనే లక్ష్యంతో మండల కేంద్రంలో కూడా ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారని, కానీ ఆర్టీసీ సంస్థ వారు పట్టించుకోకపోవడం వలన అది నేడు శిథిలావస్థకు చేరిందని, వెంటనే మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు అందుబాటులో తీసుకరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ధర్నా చేసినంతరం ఎస్ఐ నరేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్టేషన్‌కు ఎదురుగా బస్సులను ఆపటం వలన ట్రాఫిక్‌జామ్ ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఆర్టీసీ బస్టాండ్‌ను పడావు పెట్టి వేరే చోట్ల బస్సులను నిలపడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుందని, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను నడపాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్‌ను వేరేవాళ్లు కబ్జా చేయకముందే దానిని ఉపయోగంలోకి తీసుకవచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్‌ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే రానున్న రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, సుధాకర్‌రెడ్డి, బిల్లా కనకయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రధాని సైదులు, పంగ గోవిందు, గోధుమల ఈశ్వరాచారి, ముండ్ల కోటయ్య, షేక్ పీర్‌సాహెబ్, వేశాల ఆంజనేయులు, ఈదయ్య, నాగాచారి, నందిపాటి కాశయ్య, పంగ సైదులు, మెండె లింగరాజు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలని ఆర్‌డిఓకి వినతి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
పట్టణంలోని ఫ్లైఓవర్ చేపట్టడానికి ప్రభుత్వం 6నెలల క్రితం పనులు ప్రారంభించి అసంపూర్తిగా, నాణ్యతలోపంగా నిర్మిస్తున్నారని సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పురపాలక కార్యదర్శి గౌశిక కరుణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఫ్లైఓవర్ రోడ్డు, సర్వీస్ రోడ్లను, డ్రైనేజిలను త్వరగా పూర్తి చేసి పట్టణ ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆర్‌డిఓని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఎండి పాష, బందారు నర్సింహ, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేషం, శంకర్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కస్తూరి ఫౌండేషన్ నిరంతరం కృషి

### కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల భిక్షం

మునుగోడు, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు కస్తూరి ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల భిక్షం అన్నారు. ప్రతి ఏటా వినాయక చవితికి మట్టి విగ్రహాల వినాయకుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ పంపించిన మట్టి గణపతుల విగ్రహాలను, గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ చందూరు ఇంచార్జ్ అజయ్ తో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ సాంప్రదాయబద్ధంగా గణపతి పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ చరణ్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం సమాజం మార్పు కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి రాములు, గాజుల అనిల్, కొంగరి నరహరి, గంజి శంకర్, చెరుపెల్లి శ్యామ్, కొంగర పాండు, జెల్ల కృష్ణయ్య, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

సూర్య


# చంద్రమౌళి గౌడ్ సేవలు చిరస్మరణీయం

### ప్రభుత్వ విప్



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ సేవలు మరువలేనివని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చీకటి మామిడి గ్రామంలో మంగళ వారం ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ చంద్రమౌళి చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన సేవలు మనతోనే ఉన్నాయని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్, గొంగడి సునీత మహేందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు భార్య మచ్చ శ్రీదేవి, సోదరులు మచ్చ శ్రీనివాస్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాచన”మాటలతోనే “స్మోకింగ్ మానేశాం.!”

### జనంలో ఈ స్పందననే గొప్ప పురస్కారం

### టుబాకో కంట్రోల్ “హీరో” అవార్డ్ గ్రహీత మాచన రఘునందన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : స్మోకింగ్..ఎంతో మంది జీవితాల్లో అంధకారంకు కారక మౌతోంది, చేతనైనంత వరకు సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేద్దాం.. అనే సంకల్పంతోనే ముందుకు వెళ్తున్న తప్ప జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డు వస్తుందని ఏ నాడు అనుకోలేదని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, ప్రోత్బలంతో చండీగఢ్‌లోని సైఫర్(స్ట్రాటజిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ హెల్త్ రీసెర్చ్) ప్రదానం చేసిన నేషనల్ టుబాకో కంట్రోల్ హీరో అవార్డ్‌ను ఈ రోజు తన మాతృమూర్తి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ తనయుల ఉన్నతినే కన్న వాళ్లు కోరుతారని, వాళ్ళ కోసం ఐనా చెడు అలవాట్లకు గుడ్ బై చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘు నందన్ సూచించారు.20 ఏళ్ళ కృషి ఫలితాన్ని అవార్డు రూపంలో అమ్మ చేతులు మీదుగా.. అందుకోవడం మహదానందం అని రఘునందన్ అన్నారు. దేశ వ్యాప్తం గా 1000 వైద్య నిపుణులు పోటీ పడ్డ ఈ అవార్డును 100 మందిని స్క్రూటినీ చేసి వారిలో 20 మందిని ఎంపీక చేసి ఇచ్చారని “మాచన” చెప్పారు. దక్షిణ భారత దేశం నుంచి ఎంపిక అయ్యే ఘనత మాత్రం తనకు ఒక్కరికే దక్కడం గర్వించదగ్గ విషయమని రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. తన ఐదు పదుల జీవితంలో సొంత ఇల్లు లేకపోయినా.. జనం కోసం మంచి చేస్తున్న, అనే ఆత్మ సంతృప్తి ఉందన్నారు.

### శిథిలావస్థలో ఉన్న స్థానిక ప్రాథమిక ఆసుపత్రి పునరుద్ధరణ గురించి

# పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి





చండూర్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి శిథిలా వస్థకు వచ్చి కృంగిపోయి కోల్పోయే ప్రమాదంలో ఉన్నది. మొత్తం పగుళ్లతో నిండి పాములు విషపురుగులకు నిలియంగా మారింది. ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి భవనాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ పరిశీలించి తక్షణమే మార్చా లని కూడా చెప్పారు. అయినా ప్రక్షాళన లేదు. కావున ప్రజలు ఇబ్బందుల రిత్య ప్రజా ప్రయోజనాల కోసం తక్షణమే వేరే చోట మార్పు చేసి ఉన్న చోటనే భవనాన్ని కూల్చివేసి 30 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ చేయాలని పలువురు బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. అలాగే ఆస్పత్రి సిబ్బంది కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచిగా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్ కళ్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, పార్టీ కార్యదర్శులు ముష్టిపల్లి జీవన్ బూత్ అధ్యక్షులు రవీందర్, చిట్టిపోల వెంకటేశం పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం 86వ రోజుకు చేరింది. మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులోని పోస్టాఫీస్ ఏరియా ప్రజలకు, శ్రీచైతన్య పాఠశాలలోని విద్యార్థులకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారు చేసుకునే విధానంపై, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి అవగాహన కల్పిం చారు. మున్సిపల్ సిబ్బందిచే రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలు పెరగకుండా గడ్డిమందు స్ప్రే చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ, వార్డు అధికా రులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు,ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



### సామాజిక ఆరోగ్య కేంద్రంలో

# వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

### హాస్పిటల్ నర్సులు తల్లి తర్వాత తల్లితో సమానం

### ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు, హాస్పిటల్ సిబ్బందికి మంచినీటి సౌకర్యం కల్పించే నిమిత్తం వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడు తూ హాస్పిటల్‌కు వచ్చిన రోగులను మరియు చిన్న పిల్లలను హాస్పటల్ నర్సులు తల్లి తర్వాత తల్లిగా ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషకుమార్, తహసీల్దార్ దయానంద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, అన్నారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిసిఎంఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధులను బహిష్కరించిన న్యాయవాదులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ఃతరచుగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్‌పై దుండగులు దాడిచేసి అతనిని తీవ్రంగా గాయపర్చడం హేయమైన చర్య అన్నారు. చట్ట పరిధిలో చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గం అన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అయేషా నరీనాలకు న్యాయవాదులు వినతిపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయ వాదులు అంజయ్య, నాగార్జున,యాదగిరి, నగేష్‌రాథోడ్, శ్రీనునాయక్, వెంకటేష్‌నాయక్, రమణారెడ్డి, రామలక్ష్మారెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, మహేష్, నరేష్, రాముడు, వెంకటేష్, సైదులు, శంకర్‌నాయక్, వెంకటేశ్వర్లు, మోహన్, నరసింహారావు, సంధ్య, రామారావు, నాగేశ్వరరావు, నరసింహారావు,నాగపాషా పాల్గొన్నారు.